TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 96 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ శుక్రవారం.31.10.2025 పేజీలు : 8, వెల:రూ.2.00

PUBLISHED FROM ADILABAD,NIRAML,MANCHIRAL,KOMARAMBHEEM, ASIFABADKARIMNAGAR,JAGITIYALA,PEDAPALLI,JAI SHANKA BHUPALLI, NIZAMABAD,KAMAREDDY,MEDCHEL,HYDERABAD




# ముంచిన మొంథా





అమృత్ తెలంగాణ: రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాలు వరదలతో అన్నదాతలు కుదేలయ్యారు. అనేక చోట్ల రహదారులు కోతకు గురయ్యాయి. ప్రాజెక్టుల్లో వరదనీటితో పొంగిపొర్లుతున్నాయి. భారీ వర్షాలతో పలు చోట్ల మరణాలు సంభవించాయి. పశువులు భారీ సంఖ్యలో మృత్యువాత పడ్డాయి. కరీంనగర్ జిల్లాలో సుమారు 2036 మెట్రిక్ టన్నుల ధాన్యం తడిసినట్టు అధికారులు అధికారికంగా అంచనా వేశారు. కానీ వాస్తవంగా దాదాపు 50వేల మెట్రిక్‌టన్నులకుపైగా ధాన్యం తడిసినట్టు ఆయా మండలాల నుంచి నివేదికలు వస్తున్నాయి. పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల, జగిత్యాల జిలాల్లో కూడా అధికారులు అధికారికంగా 2వేల నుంచి 2500 మెట్రిక్‌టన్నుల ధాన్యానికి నష్టం వాటిల్లినట్టు ప్రాథమిక అంచనా నివేదికను కలెక్టర్లకు పంపారు.

బుధవారం నాటి భారీ వర్షానికి ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఇప్పటికే ప్రారంభించిన 120 కొనుగోలు కేంద్రాల్లో సుమారు లక్షకుపైగా మెట్రిక్‌టన్నుల ధాన్యం చేతికొచ్చే పరిస్థితి లేదు. గురువారం ఉదయం నుంచి ఎండ కొడుతుండటంతో ఆరబోస్తుండగా అక్కడక్కడా బూజు వచ్చిన పరిస్థితీ కనిపించింది. కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ పట్టణంలోని బుడగజంగాల కాలనీ, ఎస్సీ కాలనీ ఇండ్లలోకి వరద నీరు చేయడంతో బురదమయం అయ్యాయి. కరీంనగర్ జిల్లా శివారులోని మల్కాపూర్ పరిధిలోని శ్రీలక్ష్మిహెూమ్స్‌కాలనీ నీట మునగడంతో కాలనీవాసులు రోడ్డుపై బైటాయించారు. అధికారులకు వారిని సముదాయించడంతో ధర్నా విరమించారు.

రంగారెడ్డి జిల్లాలో..

రంగారెడ్డి జిల్లాలో తీవ్ర పంట నష్టం జరిగింది. రెండ్రోజుల పాటు కురిసిన వర్షానికి 48 గ్రామాల్లో పంట నష్టం వాటిల్లింది. సుమారు 466 ఎకరాల్లో 311 మంది రైతుల పంట నష్టం జరిగినట్టు వ్యవసాయ అధికారులు గుర్తించారు. వికారాబాద్ జిల్లాలో 13 మండలాల పరిధిలోని 144 గ్రామాల్లో 3,550 ఎకరాల్లో పంట నష్టం వాటిల్లింది. 3,177 మంది రైతులు నష్టపోయారు. కల్వకుర్తి నియోజకవర్గంలో దెబ్బతిన్న పంటలను ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పరిశీలించారు.

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా..

నాగర్‌కర్నూల్ జిల్లా కోడేరు మండల కేంద్రంలోని చొప్పరి రామకృష్ణ వరి పొలాన్ని రైతు సంఘం ఆధ్వర్యంలో పరిశీలించారు. తిమ్మాజిపేట మండలంలో దెబ్బతిన్న పంటలను మండల వ్యవసాయ అధికారి కమల్‌కుమార్ పరిశీలించారు. వివిధ గ్రామాలలో చెరువుల కింద ఆయకట్టు పొలాల్లో తిరుగుతూ దెబ్బతిన్న పంట పొలాల వివరాలను గుర్తించారు. పత్తి 475 ఎకరాలు, వరి పంట 131 ఎకరాలు పాడైపోయినట్లు తెలిపారు.

అచ్చంపేట నియోజకవర్గంలో వర్షం ప్రభావం 67 గ్రామాల్లో పంట నష్టం వాటిల్లింది. పాడి పశువులు వరద నీటిలో కొట్టుకపోయి మృత్యువాతపడ్డాయి. విద్యుత్ శాఖకు పెద్దఎత్తున నష్టం జరిగినట్టు విద్యుత్ అధికారులు అంచనా వేస్తున్నారు. బల్మూరులో సీపీఐ(ఎం) నాయకులు పంట పొలాలను పరిశీలించారు. వనపర్తి జిల్లా చిన్నంబాయి మండల పరిధిలోని గ్రామంలో వర్షాలకు పంటలు నష్టపోయిన వరి, వేరుశనగ, మినుములు, ఉల్లి,పంటలను తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం బృందం పరిశీలించింది.

సిద్దిపేటలో..

సిద్దిపేట జిల్లాలో రాయపోల్ మండల పరిధిలో రైతులు వేసిన మొక్కజొన్న, మిరుదొడ్డి, అక్బర్ పేట భూంపల్లి మండలంలో ఎక్కువగా వేసిన వరి, మొక్కజొన్న ధాన్యం తడిసి ముద్దైంది. కొమురవెల్లి మండలం పరిధిలో రసులాబాద్, అయినాపూర్ గ్రామాల్లో కొనుగోలు కేంద్రాల్లో ఆరబోసిన వరి ధాన్యం తడిసింది. మద్దూరు, దూల్మిట్ట మండలాల్లో బుధవారం కురిసిన వర్షానికి మద్దూరు మండలంలో 60 ఎకరాలు, దూల్మిట్ట మండలంలో 50.5 ఎకరాల పంట నష్టం జరిగినట్టు ఏవోలు రామకృష్ణ, ఎండి అఫ్రోజు వేరువేరు ప్రకటనలో తెలిపారు. నంగునూరు మండల పరిధిలోని పంట పొలాలను జిల్లా వ్యవసాయశాఖ అధికారి సందర్శించారు. వివిధ గ్రామాల్లో 706 ఎకరాల్లో నష్టం వాటిల్లిందని తెలిపారు. హుస్నాబాద్, పందిళ్ళ, మీర్జాపూర్, మహమ్మదాపూర్ నాలుగు క్లస్టర్‌లో వ్యవసాయ శాఖ అధికారులు 1500 ఎకరాలలో వరి పంట నష్టం, 600 ఎకరాలను పత్తి పంట నష్టపోయినట్టు తెలిపారు.

భద్రాద్రి..

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలంలో కలెక్టర్ జితేష్ వి.పాటిల్ తుపాన్ ప్రభావం వల్ల దెబ్బతిన్న వరి, పత్తి పంటలను పరిశీలించారు. తంగెళ్ల తండకు చెందిన రైతు గాంధీ పత్తి పంటను పరిశీలించారు.

నిజామాబాద్‌లో ధాన్యంపై ఇసుక

నిజామాబాద్ జిల్లాలో కల్లాల్లో ఆరబెట్టిన మొక్కజొన్న, వరి పంటలు తడిసి ముద్దయ్యాయి. బషీరాబాద్ గ్రామంలో అలుగు నీరు పొంగి కోతకు వచ్చిన పంట పొలాలు నీట మునిగాయి.కోనాపూర్‌లో కల్లాల్లో ఆరబెట్టిన వరి ధాన్యం కొట్టుకుపోయింది. రాళ్లవాగు సమీపంలోని కల్లాల్లో రైతులు కోసిన వరి ధాన్యాన్ని ఆరబెట్టారు. అర్ధరాత్రి కురిసిన భారీ వర్షానికి వాగులోని నీరు కల్లాల్లోకి మల్లడంతో వరి ధాన్యం కొట్టుకుపోవడంతోపాటు ధాన్యంపై ఇసుక మేటలు వేసాయి. ఉప్లూర్, అమీర్‌నగర్, హాసకొత్తూర్ గ్రామాల్లో రైతులు కల్లాల్లో వరి ధాన్యం కుప్పలు తడిసి ముద్దయ్యాయి. బాల్కొండ మండల పరిధిలో కోతకొచ్చిన పంటలు నేలరాలిపోయి నీటమునిగాయి.

ఎకరానికి దాదాపు 50 వేల నుంచి 60 వేల రూపాయల వరకు నష్టం సంభవించిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. సిరికొండ మండల మండల కేంద్రంలో వరి పంట నేలకొరిగింది. కొండూరు గ్రామంలో 400 వరి బస్తాలను తూకం వేసి ఉంచగా.. లారీ అందుబాటులో లేకపోవడంతో ధాన్యపు బస్తాలను తరలించలేదు. తిరిగి బుధవారం ఉదయం వచ్చి చూసేసరికి వరి బస్తాలు అడుగు భాగం వర్షంలో తడిసిపోవడంతో వాటిని చూసిన రైతు సంతోష్ కన్నీటి పర్యంతమయ్యారు. జానకంపేట సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి తనిఖీ చేశారు.

ప్రాజెక్టుల్లోకి భారీగా వరద ప్రవాహం

మొంథా తుపాన్ ప్రభావంతో కురిసిన భారీ వర్షాల వల్ల ఎగువ ప్రాంతాల నుంచి వచ్చే వరదతో ఖమ్మంలోని మున్నేరువాగుకు వరద ప్రవాహం పెరుగుతోంది. మున్నేరు పరివాహకంలోని కాలనీలను వరద చుట్టుముట్టింది. మోతీనగర్, బొక్కలగడ్డ కాలనీల్లో వరద చేరింది. ప్రస్తుతం నీటిమట్టం 24.76అడుగులకు చేరింది. అన్ని శాఖల అధికారులు, సిబ్బంది మరింత అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సూచించారు.

మూడో ప్రమాద హెచ్చరికతో 25 అడుగుల మేరకు ఖమ్మం కాల్వొడ్డు వద్ద ఉధృతంగా ప్రవహిస్తున్న మున్నేరు ప్రవాహాన్ని గురువారం నగర మేయర్ పునకొల్లు నీరజ, అదనపు కలెక్టర్ పి. శ్రీజ, మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్యతో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు. మున్నేరు ప్రమాద హెచ్చరిక జారీ చేయడంతోపాటు లోతట్టు ప్రాంతాల ప్రజలను ఖాళీ చేయించి ధంసలాపురం పాఠశాల, ప్రభుత్వ డిగ్రీ కాలేజ్, నయాబజార్ కళాశాలలో పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. అదేవిధంగా ఖమ్మంలోని రాపర్తినగర్ బీసీ కాలనీ వద్ద డంపింగ్ యార్డుకు వెళ్లే రహదారి కొట్టుకుపోయింది. పాలేరు జలాశయానికి భారీగా వరద ప్రవాహం వస్తోంది.

వరంగల్‌లో మంత్రి, ఎంపీ పర్యటన

వరంగల్‌తోపాటు హన్మకొండ, కాజీపేట ప్రాంతాల్లోని పలు కాలనీలు చెరువులను తలపిస్తున్నాయి. మంత్రి కొండా సురేఖ నీటి మునిగిన కాలనీలలో పర్యటించి బాధితులను పరామ ర్శించారు. ఎంపీ కడియం కావ్య హన్మకొండ ప్రాంతాల్లోని ఎస్సార్‌నగర్, బీఆగర్ నగర్‌లో పర్యటించి బాధితులతో మాట్లాడారు.

పలువురి మృతి

హన్మకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని కొత్తపల్లి గ్రామశివారులో అప్పని నాగేంద్రం (48)అనే వ్యక్తి మృతి చెందాడు. వరంగల్ జిల్లా కాశిబుగ్గ ప్రాంతం ఎస్సార్‌నగర్ కాలనీకి చెందిన అడప కృష్ణ (70) వరదనీటిలో మృతిచెందాడు. మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండల పరిధిలో ద్విచక్ర వాహనంపై గరిమిళ్ల–కంబాల గ్రామాలో మధ్య ఉన్న లోలెవల్ వంతన దాటుతుండగా యువకుడు గల్లంతై మృతిచెందాడు. మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం గాజులగట్టు గ్రామంలో గూడ కూలి వృద్ధురాలు మృతిచెందారు. డోర్నకల్ మండలంలో ఇంట్లో నుంచి బయటికి వచ్చి నీళ్లలో పడి మరో మహిళ మృతిచెందారు.

ప్రాజెక్టుల పరిస్థితి

మధ్యమానేరు ప్రాజెక్టులోకి బుధవారం సాయంత్రం నుంచి మానేరు, మూలవాగు, వరదల కాలువల ద్వారా 10వేల క్యూసెక్కుల వరద వచ్చి చేరుతోంది. ప్రాజెక్టు మూడు గేట్లు ఎత్తి దిగువకు 5175క్యూసెక్కుల వరదను వదులుతున్నారు. ఆ నీరు దిగువన లోయర్‌మానేరు డ్యాంలోకి వచ్చి చేరుతోంది. ఈ ఎల్‌ఎమ్‌డీలోకి మోయతుమ్మెద నుంచి మరో 4వేల క్యూసెక్కుల వరద వచ్చి చేరుతుండగా.. ప్రాజెక్టు 12గేట్లు ఎత్తి దిగువకు 12వేల క్యూసెక్కుల వరద నీరు వదులుతున్నారు. శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టులోకి ఎస్సారెస్పీ నుంచి లక్ష క్యూసెక్కులు వరద వస్తుండగా.. పరివాహక ప్రాంతాల నుంచి లక్షా 14వేల క్యూసెక్కులు డ్యాంలోకి చేరుతోంది. ప్రాజెక్టులోని 62గేట్లకుగాను 23గేట్లు ఎత్తి దిగువకు లక్షా 12వేల నీటిని దిగువకు వదులుతున్నారు. ప్రస్తుతం ప్రాజెక్టులో 20.175టీఎంసీల సామర్థ్యానికిగాను 18టీఎంసీల నీరు నిల్వను కొనసాగిస్తున్నారు.

వరంగల్‌లో మళ్లీ

ఉమ్మడి వరంగల్ జిల్లాలోని వరంగల్, హన్మకొండ, మహబూబాబాద్, హన్మకొండ, కాజీపేట ప్రాంతాలు భారీ వర్షాలు, వరదలతో అతలాకుతలమయ్యాయి. వరి, పత్తి, మక్కలు, అరటి, కూరగాయల సాగుకు తీవ్ర నష్టం కలిగింది. హన్మకొండ నగరంలోని గోపాల్‌పూర్ ఊర చెరువు గేట్లను తెరవకపోవడంతో గండి పడి పెద్ద ఎత్తున వరద కాలనీలపై పడడంతో ఇండ్లలోకి వరద ప్రవేశించింది. ఊర చెరువు గేట్లను ముందే తెరిచి వుంటే ఇంత భారీ నష్టం సంభవించేది కాదని బాధితులు తెలిపారు.

# నేడు రాష్ట్ర మంత్రిగా అజహరుద్దీన్ ప్రమాణం



హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: కాంగ్రెస్ సీనియర్ నేత, ప్రముఖ మాజీ క్రికెటర్ మహమ్మద్ అజహరుద్దీన్ శుక్రవారం ఉదయం 12.15 గంటలకు రాష్ట్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. రాజ్‌భవన్‌లో గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ ఆయనతో ప్రమాణం చేయించనున్నారు. రాజ్‌భవన్ కార్యాలయ అధికారులు ఇప్పటికే ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలకు ఇతరుల ప్రముఖులను ఈ కార్యక్రమానికి ఆహ్వానించారు. ఇదిలా వుండగా జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో నూతన మంత్రివర్గ విస్తరణను తక్షణమే నిలిపివేయాలంటూ బీజేపీ, బీఆర్‌ఎస్‌లు రాష్ట్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశాయి. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆ లేఖను కేంద్ర ఎన్నికల సంఘానికి పంపించినట్టు తెలిసింది. అక్కడి నుంచి వచ్చే ఆదేశాల ప్రకారమే తాము నడుకుంటామని రాజ్‌భవన్ వర్గాలు చెబుతున్నాయి.

# విద్యాసంస్థల బంద్ జయప్రదం






హైదరాబాద్: అమృత్ తెలంగాణ: తెలంగాణ రాష్ట్రంలో మార్పు కావాలనే నినాదంతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులు సంక్షేమం విస్మరించిందని, 23 నెలలుగా విద్యార్థులు, తల్లిదండ్రులు, యాజమాన్యాలు పెండింగ్ ఫీజు బకాయిలు మరియు స్కాలర్ షిప్స్ కోసం రోడ్డెక్కారు. అయినా ప్రభుత్వం సమస్య పరిష్కారం చేయకుండా ఇంకా జటిలం చేస్తుందని తక్షణమే రాష్ట్రంలో ఉన్న పెండింగ్ స్కాలర్ షిప్స్ మరియు ఫీజు రీయంబర్స్ విడుదల చేయాలని ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన విద్యాసంస్థల బంద్ జయప్రదం అయ్యింది. ఈ సందర్భంగా హైదరాబాద్ లో బంద్ సందర్భంగా నారయణ గూడ నుండి వైఎంసిఎ సర్కిల్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన సభలో ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర అధ్యక్ష్య, కార్యదర్శులు ఎస్.రజనీకాంత్, టి.నాగరాజులు మాట్లాడారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ ఫీజులు కోసం విద్యార్థులు రోడ్డెక్కాల్సిన పరిస్థితి కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుని వచ్చిందని గత ప్రభుత్వం బకాయిలు కూడా చెల్లిస్తామని చెప్పి అవి చెల్లించక పోగా తాము అధికారంలోకి వచ్చిన తర్వాత ఇవ్వాల్సిన 4600 కోట్లు బకాయిలు కూడా విడుదల చేయలేదు. రాష్ట్ర వ్యాప్తంగా విద్యాసంస్థలు బంద్ చేసిన సందర్భంగా ప్రభుత్వం చర్చలు జరిపి 1200 కోట్లు ఇస్తామని ప్రకటించిందని ప్రకటించిన విధంగా దసరాకు 300 కోట్లు, దీపావళికి 900 కోట్లు నవంబర్ మరో 300 కోట్లు ఇస్తామని చెప్పి చెల్లించకుండా విద్యార్థులను తీవ్ర ఇబ్బందులు పడెలా చేస్తుందని అన్నారు.

రాష్ట్రంలో ఫీజులను చెల్లించమని అడుగుతుంటే విజిలెన్స్ దాడులు పేర విద్యార్థులను తీవ్ర ఇబ్బందులు పెడుతున్నారు. విజిలెన్స్ దాడులు పేరుతో విద్యాసంస్థలే ఫీజు రీయంబర్స్ పథకం వద్దనేలాగా చేసి, ఈ పథకాన్ని ఏత్తివేసేందుకు కుట్ర చేస్తున్నారని అన్నారు. తక్షణమే ప్రభుత్వం ఫీజులను చెల్లించి సమస్యను పరిష్కరించాలని లేని యెడల రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ మంత్రులు, ఎమ్మెల్యేలు అడుగడుగునా అడ్డుకుంటామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎస్‌ఎఫ్‌ఐ ఇచ్చిన బంద్ జయప్రదం అయ్యిందని తెలిపారు.

ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.కిరణ్, కె.అశోక్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజాస్వామ్య పాలనకు మేం కట్టుబడి ఉన్నామంటున్న రేవంత్ రెడ్డి నిర్బంధం ప్రయోగించి బంద్ అణాచాలనే ప్రయత్నం చేయడం దుర్మార్గపు చర్య అని తక్షణమే హైదరాబాద్, కరీంనగర్ జిల్లాలో అరెస్టు చేసిన నాయకులను విడుదల చేయాలని అన్నారు. రాష్ట్రంలో విద్యరంగంలో అడుగడుగునా సమస్యలు ఉన్నాయని పెండింగ్ ఫీజులనువిడుదల చేయకపోవడం, బెస్ట్ బకాయిలు విడుదల చేయకపోవడం అనేక సమస్యలు ఉన్నాయని రాష్ట్ర విద్యారంగం నిద్రావస్థలో ఉందన్నారు. ఫీజులను విడుదల చేయకుంటే రాష్ట్ర వ్యాప్తంగా బలమైన ఉద్యమాలు నిర్వహిస్తామని తెలిపారు.

హైదరాబాద్ నగరంలో ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షులు లెనిన్ గువేరాను బస్సులు అడ్డుకుంటుండుగా అక్రమంగా అరెస్ట్ చేశారు. ఉస్మానియాలో బంద్ చేస్తున్న ఎస్‌ఎఫ్‌ఐ నాయకులను అరెస్ట్ చేశారు. కరీంనగర్, మహబూబ్ నగర్ లో పోలీసులు నిర్బంధం ప్రయోగించారు. ఈ అక్రమ నిర్బంధాన్ని ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర కమిటీ ఖండిస్తున్నట్లు తెలిపారు. ఈ భారీ ప్రదర్శనలో ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు జె.రమేష్, హైదరాబాద్ జిల్లా నాయకులు స్టాలిన్, నాగేందర్, మనోజ్, ఆంజనేయులు, శివ గణేష్ ,కార్తీక్,శ్రీకాంత్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మౌలిక సదుపాయాలు అందించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు.





సమావేశంలో పాల్గొన్న జిల్లా అధికారులు

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి గురువారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆయన ఈ ఎం ఆర్ ఎస్ ప్రిన్సిపాల్స్, అధికారులతో జిల్లా స్థాయి కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఉట్నూర్, నార్నూర్, ఇంద్రవెల్లి పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు అవసరమైన వసతులు కల్పించాలని సూచించారు. పాఠశాలల్లో సెల్ టవర్స్ ఏర్పాటు చేయడం ద్వారా డిజిటల్ క్లాసులు, ఆన్లైన్ పాఠాలు నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థుల్లో భాషా, గణిత నైపుణ్యాల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. శుక్రవారం (రేపు) సర్దార్ వల్లభభాయ్ పటేల్ జయంతి సందర్భంగా "నేషనల్ యూనిటీ డే" నిర్వహించి, "నశా ముక్త భారత్" ప్రతిజ్ఞను విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధికారులు, సిబ్బంది అందరూ చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రతి విద్యార్థికి హెల్త్ ప్రొఫైల్ సిద్ధం చేయాలని, సుమారు 480 మంది విద్యార్థులకు RBSK టీమ్‌ల ద్వారా వైద్య పరీక్షలు నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని, ఆరోగ్య సమస్యలు ఉన్నవారిని నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. అత్యవసర సమయాల్లో అంబులెన్స్ సేవలు అందుబాటులో ఉంచాలని సూచించారు. జిల్లా స్థాయి కమిటీ నేషనల్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఫర్ ట్రైబల్ స్టూడెంట్స్ (NESTS) మార్గదర్శకాలకు అనుగుణంగా పనిచేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో శిక్షణ కలెక్టర్ సలోని చబ్రా, ఐటీడీఏ డిప్యూటీ డైరెక్టర్ అంబాజీ, డిఆర్డీఓ రవీందర్, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి నరేందర్ రాథోడ్, ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి గణేష్ జాదవ్, భూగర్భ జలశాఖ అధికారి శ్రీవల్లి, EMRS ప్రిన్సిపాల్స్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల గుత్తేదారిపై కఠిన చర్యలు జిల్లా కలెక్టర్ రాజార్షి షా



అదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజార్షి షా

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి సోనాల మండలం కౌఠ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం సందర్భంగా లబ్ధిదారుడిపై దాష్టీకం చేసిన గుత్తేదారు విషయంలో కఠిన చర్యలు తీసుకున్నట్లు జిల్లా కలెక్టర్ రాజార్షి షా ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఘటనపై బోథ్ పోలీసు స్టేషన్‌లో FIR నం.201/2025 నమోదు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. గుత్తేదారు ప్రవర్తనను తీవ్రంగా పరిగణించి, అతన్ని ఇందిరమ్మ హౌసింగ్ పనుల నుండి తొలగించి బ్లాక్‌లిస్ట్ చేసినట్లు కలెక్టర్ వెల్లడించారు. సదరు గుత్తేదారు చేపట్టిన ఇళ్ల నిర్మాణాన్ని నిలిపివేసి, లబ్ధిదారుల ఇళ్లు ఇతర మేస్త్రీల ద్వారా పూర్తి చేయడానికి చర్యలు ప్రారంభించినట్లు తెలిపారు. గుత్తేదారులు, మేస్త్రీలు ఎవరైనా లబ్ధిదారులపై దాష్టీకం లేదా దుర్వినియోగం చేస్తే, భవిష్యత్తులో కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని, సరఫరాదారులు, మేస్త్రీలు రిజినబుల్ చార్జీలు తీసుకోవాలని సూచించారు. ఇండ్ల నిర్మాణంలో లబ్ధిదారులకు ఏవైనా సమస్యలు, సందేహాలు ఉన్నట్లయితే మండల తహసీల్దార్, ఎం.పి.డి.ఓ., ఏ.ఈ. (హౌసింగ్)లను వెంటనే సంప్రదించాలని కలెక్టర్ సూచించారు జిల్లాలో లబ్ధిదారుల పట్ల ఎవరైనా బెదిరింపులు, దుర్వినియోగం లేదా దాష్టీకం చేస్తే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు.

## నవజాత శిశు సంరక్షణపై వైద్య సిబ్బందికి శిక్షణ జిల్లా కలెక్టర్ రాజర్షి షా





అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి : నవజాత శిశు మరణాలను తగ్గించేందుకు వైద్యులు, నర్సింగ్ సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా సూచించారు. గురువారం సాయంత్రం జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయంలో నిర్వహించిన "నవజాత శిశు సంరక్షణ" శిక్షణా శిబిరం ముగింపు కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో నవజాత శిశు మరణాల రేటును సింగిల్ డిజిట్ స్థాయికి తగ్గించడం లక్ష్యంగా ఈ శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేయడం ప్రశంసనీయం అని పేర్కొన్నారు. ఈ శిక్షణను ICMR, ఎయిమ్స్, బిల్, మెలిండా గేట్స్ ఫౌండేషన్ సంస్థలు సంయుక్తంగా నిర్వహించాయని తెలిపారు. మూడు రోజుల పాటు సాగిన ఈ శిబిరంలో 300 మంది వైద్యులు, నర్సింగ్ సిబ్బందికి శిక్షణ అందించారని, రాబోయే ఏడాది పాటు ఈ సంస్థలు సాంకేతిక సహాయం అందించనున్నాయని కలెక్టర్ వివరించారు. శిక్షణలో నవజాత శిశు పునరుద్ధరణ, తల్లిపాలు అందించే ఉత్తమ పద్ధతులు, శిశు సంరక్షణకు సంబంధించిన తాజా వైద్య విధానాలపై నిపుణులు ప్రయోగాత్మకంగా అవగాహన కల్పించారని తెలిపారు. అనంతరం శిక్షణలో ప్రతిభ కనబరిచిన వైద్యులు, సిబ్బందిని కలెక్టర్ ప్రశంసిస్తూ ప్రశంసా పత్రాలు, బహుమతులు, స్మారక చిహ్నాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డా. నరేందర్ రాథోడ్, వైద్యులు, నర్సింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ డైరెక్టర్ (ఉట్నూర్) అంబాజీ జాదవ్ గురువారం సాయంత్రం జిల్లా కేంద్రంలోని కోలాం ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా పరిశీలించారు.





వంటను పరిశీలిస్తున్న డిప్యూటీ డైరెక్టర్ అంబాజీ జాదవ్

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి డిప్యూటీ డైరెక్టర్ (ఉట్నూర్) అంబాజీ జాదవ్ గురువారం సాయంత్రం జిల్లా కేంద్రంలోని కోలాం ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా పరిశీలించారు. పాఠశాలలో శానిటేషన్ పరిస్థితులు, టాయిలెట్లు, వంటగది పరిశుభ్రత, విద్యార్థులకు అందిస్తున్న భోజనాల నాణ్యతను ఆయన తనిఖీ చేశారు. అలాగే స్టోర్ రూమ్, స్టాక్ రిజిస్టర్‌లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడి వారి చదువు పురోగతిని తెలుసుకున్నారు. నవంబర్ 1 నుండి ప్రతి రోజు పరీక్షలు నిర్వహించనున్నట్లు విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నారాయణరావు, వార్డెన్ ప్రభాకర్, సీఆర్టీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నాణ్యమైన పత్తి పంటకు రైతులకు మద్దతు ధర లభిస్తుంది: జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.



రిబ్బన్ కట్ చేస్తున్న నిర్మల్ శాసనసభ్యులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి



నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ కు స్వాగతం పలుకుతున్న ఇండస్ట్రియల్ అధినేత కేదార్నాథ్

అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి నాణ్యమైన పత్తి పంటకు రైతులందరికీ మద్దతు ధర లభిస్తుందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. గురువారం నిర్మల్ శాసనసభ్యులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి తో కలిసి, పట్టణంలోని కేదార్నాథ్ జిన్నింగ్ మిల్లులో పత్తి కొనుగోలు కేంద్రాన్ని రిబ్బను కత్తిరించి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పత్తి పంట కొనుగోలు ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు ప్రక్రియను పూర్తి చేయాలని వివరించారు. పత్తి రైతులందరికీ ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం మద్దతు ధర అందివ్వాలని అన్నారు. రైతులు పండించిన పంటను మొత్తం సిసిఐ ( కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) ద్వారానే సేకరించాలని అన్నారు. ఆ విధంగా రైతులను ప్రోత్సహించాలని తెలిపారు. రైతులు పంటను అమ్మిన వెంటనే వారి ఖాతాల్లోకి డబ్బులు జమ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని వివరించారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా తగు ఏర్పాట్లను చేయాలని సూచించారు. పత్తి పంటను అమ్మేందుకు వచ్చిన రైతుతో మాట్లాడుతూ, సాగు చేసిన విస్తీర్ణం, పంట పెట్టుబడి, దిగుబడి, తదితరాంశాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం పత్తి పంటకు క్వింటాకు 8 వేల 110 రూపాయల మద్దతు ధర అందిస్తుందని అన్నారు. పత్తి రైతులు తాము పండించిన పంటను ప్రభుత్వం నిర్ణయించిన తేమశాతం ప్రకారం అమ్మి, మద్దతు ధరను పొందాలని పేర్కొన్నారు. ప్రైవేటుకు తమ పంటను అమ్మి, రైతులు నష్టపోవద్దని సూచించారు. రైతులు కపాస్ కిసాన్ యాప్ ద్వారా పంట అమ్మకానికి సంబంధించి స్లాట్ బుక్ చేసుకోవాలని చెప్పారు.


పత్తి పంట అమ్మకంలో రైతులకు ఇబ్బందులు కలగకూడదు: ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి.

పత్తి పంట అమ్మకంలో రైతులకు ఇబ్బందులు కలగకూడదని నిర్మల్ శాసనసభ్యులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. రైతులందరికీ ప్రభుత్వం నిర్దేశించిన మద్దతు ధరను అందించాలని పేర్కొన్నారు. తేమ నిర్ధారణ పారదర్శకంగా జరగాలని చెప్పారు. రైతులకు తమ పంటను అమ్మేందుకుగాను కపాస్ కిసాన్ యాప్ స్లాట్ బుకింగ్ గురించి అవగాహన కల్పిస్తూ ఉండాలని చెప్పారు. పత్తి పంట కొనుగోలులో రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. ఎప్పటికప్పుడు సమయానికి పత్తి పంట కొనుగోలును పూర్తి చేస్తూ ఉండాలని సూచించారు. తేమశాతం లేని పంటను తీసుకువస్తే రైతులు మద్దతు ధర పొందవచ్చునని తెలిపారు.

పత్తి పంట కొనుగోలు విధానాన్ని కలెక్టర్, ఎమ్మెల్యే పరిశీలించారు.

అంతకుముందు పత్తి పంట కొనుగోలు ప్రారంభోత్సవానికి వచ్చిన కలెక్టర్, ఎమ్మెల్యేలకు జిన్నింగ్ మిల్లు నిర్వాహకులు పూల మొక్కలు అందజేసి స్వాగతం పలికారు. శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ భీమ్ రెడ్డి, వైస్ చైర్మన్ ఈటెల శ్రీనివాస్, జిల్లా మార్కెటింగ్ అధికారి గజానంద్, వ్యవసాయ శాఖ అధికారి అంజిప్రసాద్, ఇతర అధికారులు, సిబ్బంది, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా కడెం, స్వర్ణ ప్రాజెక్టుల పరిసరాలకు ఎవరూ వెళ్లరాదని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.



నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి నదీ పరివాహక ప్రాంతాలు, వాగులు, లోతట్టు ప్రదేశాలకు ఎవరూ వెళ్లవద్దని, ముఖ్యంగా పశువుల కాపరులు తమ పశువులను నది - వాగుల దారుల్లోకి తీసుకెళ్లకూడదని కలెక్టర్ సూచించారు. ప్రజల ప్రాణాలు, ఆస్తులు రక్షణలో భాగంగా అందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వరద నీటితో కడెం, గడ్డెన్న, స్వర్ణ ప్రాజెక్ట్ గేట్లు ఎత్తనున్న నేపథ్యంలో దిగువ గ్రామాల ప్రజలు జాగ్రత్తగా

ఉండాలని స్పష్టం చేశారు. నదీ పరివాహక ప్రాంతాల్లోకి చేపలు పట్టేవారు, రైతులు, ఇతరులు వెళ్లకూడదని హెచ్చరించారు. జిల్లా యంత్రాంగం 24 గంటలు అప్రమత్తంగా ఉందని, ఎన్ డి ఆర్ ఎఫ్ టీంలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తినా వెంటనే కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ నంబర్ 91005 77132 ను సంప్రదించవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు.

## జిల్లాలో పంట ధాన్యాల కొనుగోలు ప్రక్రియ ప్రారంభమైంది: జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.



నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి జిల్లాలో పంట ధాన్యాల కొనుగోలు ప్రక్రియను ప్రారంభించినట్లు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ గురువారం రాత్రి ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా 317 వరి ధాన్యం కొనుగోలు ప్రారంభించామని అన్నారు. నేటి వరకు జిల్లాలో 10 సోయాబీన్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని చెప్పారు. మొక్కజొన్న కేంద్రాలను ప్రారంభించడంతోపాటు, ఈరోజు వరకు మొత్తం 29 వేల 100 క్వింటాళ్ల మొక్కజొన్న పంటను రైతుల నుంచి కొనుగోలు చేశామని పేర్కొన్నారు. వివిధ ఏజెన్సీల ద్వారా అన్ని పంటల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడంతో పాటు, రైతులకు అన్ని రకాల సదుపాయాలు కల్పించినట్లు వివరించారు. రైతులు తమ పంటను ప్రభుత్వం నిర్దేశించిన తేమశాతం వచ్చాక అమ్మాలని చెప్పారు. దీని ద్వారా ప్రభుత్వ అందించే పూర్తి మద్దతు ధర అందుతుందని తెలిపారు. రైతులు తమ పంటను ప్రైవేటు వ్యక్తులకు అమ్ముకుని నష్టపోవద్దని కలెక్టర్ ఆ ప్రకటన ద్వారా తెలిపారు.

## కల్యాణలక్ష్మి చెక్కులను అందజేస్తున్న బిజెఎల్పి నేత ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి.....

నర్సాపూర్ జి అక్టోబర్ 30 అమృత్ తెలంగాణ నర్సాపూర్ జి మండలానికి చెందిన కళ్యాణ లక్ష్మి మరియు షాది ముబారక్ చెక్కులను శాసనసభ్యులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి, దిలావర్పూర్ మండలంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీకాంత్, బి జే పి పార్టీ మండల అధ్యక్షులు నరేందర్ బర్కుంట, నాయకులు దత్తురాం, రాజేందర్, విజయ్, గంగారాం తదితరులు పాల్గొన్నారు. ఈ పథకాలు తెలంగాణ ప్రభుత్వం పేద వధూవరులకు అందించే ఆర్థిక సహాయం కోసం ఉద్దేశించినవి.



# ఘనంగా మెట్ పల్లి ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షుడు ఆగ సురేష్ జన్మదిన వేడుక





అమృత్ తెలంగాణ మెట్ పల్లి అక్టోబర్ 30: టీయూడబ్ల్యూజే(ఐజేయు) మెట్‌పల్లి ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా మాజీ అధ్యక్షుడు ఆగ సురేష్ జన్మదిన వేడుక గురువారం ప్రెస్ క్లబ్ కార్యాలయంలో ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కేక్ ను సురేష్ తో కట్ చేయించి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ జనరల్ సెక్రెటరీ మహమ్మద్ అజీమ్ 'గౌరవ సలహాదారులు దాసం కిషన్ ఉపాధ్యక్షులు జంగం విజయ్, అఫ్రోజ్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ మహమ్మద్ సమీయోద్దీన్, ఐ జే యు జగిత్యాల జిల్లా ఈసీ మెంబర్ షేక్ సాజిత్,

కార్యవర్గ సభ్యులు పొనగని మహేందర్, పింజారి శివ కుమార్,ఎస్పీ .రమణ, యానం రాకేష్‌హొతదితరులు పాల్గొన్నారు.

# అధికారులకు, ప్రజలకు చెత్త కుప్పలతో స్వాగతం పలుకుతున్న మొగిలిపేట గ్రామ పంచాయితీ.

మల్లాపూర్ అమృత్ తెలంగాణ అక్టోబర్ 30 మల్లాపూర్ మండలం మొగిలిపేట గ్రామ పంచాయతీలో గేటు లోపలి భాగం ఎడమవైపు ఆవరణలో చెత్త పేరుకుపోయి దుర్వాసన వచ్చినా తొలగించలేని పరిస్థితి నెలకొంది ఎందుకు ఉ ంచుకుంటున్నారో తెలియదు కానీ గత కొద్ది రోజులుగా అలాగే ఉంటుంది. అక్కడిక్కడ చెత్త పేరుకు పోయిందని కాస్త తొలగించండని చెప్పుకోవడానికి వచ్చిన గ్రామస్థులకు ఇది చూసి ఇక్కడ గ్రామపంచాయితీలోనే తీయడంలేదు ఇక మన వాడకట్టుకు ఏం చేస్తారని తిరుగు టపా కడుతున్నారు కానీ గ్రామపంచాయితీ కి అధికార నిబద్ధతతో వచ్చిపోయే అధికారులకు, అవసరాల నిమిత్తం వచ్చిపోయే గ్రామస్థులకు చెత్తతో షేక్ హ్యాండ్ ఇప్పిస్తున్నారు .ఎవరైనా అతిథులు వస్తే పూలతోనో, మొక్కలతోనో,శాలువతోనో స్వాగతం చెప్తారు కానీ మొగిలిపేట గ్రామ పంచాయితీలో మాత్రం వినూత్నంగా చెత్తతో స్వాగతం దొరుకుతుందని అధికారులు ప్రజలు విస్తుపోతున్నారు. దీన్నిబట్టి చూస్తేనే తెలుస్తుంది గ్రామంలో ఈ విధంగా పనులు జరుగుతున్నాయనటానికి ఇదే నిదర్శనం. అధికారులు గ్రామస్థులు ఎవరైనా చెప్పట్లేదా, లేక పని భారం ఎక్కువయ్యో తెలియదు కానీ సమస్య సమస్యగానే ఉందని ప్రజలు వాపోతున్నారు .గ్రామం లో ఇదొక్కటే సమస్య అనుకుంటే పొరపాటు ఎలక్షన్లు పెట్టలేక,సర్పంచ్ లు లేక, ప్రతి విషయాన్ని గ్రామ పంచాయితీనీ అడగలేక ఒకవేళ అడిగినా సకాలంలో నెరవేరక ఇబ్బంది పడుతున్నామని గ్రామంలో పరిపాలన పూర్తిగా స్తంభించిపోయిందని ప్రజలు చెబుతున్నారు అధికారులు స్పందించి త్వరితగతిన సమస్యలు పరిష్కరించాలని కోరుకుంటున్నారు




మొగిలిపేట గ్రామ పంచాయితీ ఆవరణలో పేరుకు పోయిన చెత్త చెదారం

## కాంగ్రెస్ పార్టీ, అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షుడి జన్మదిన వేడుకలు..



టీయూడబ్ల్యూజే(ఐజేయు) మెట్‌పల్లి ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా మాజీ అధ్యక్షుడు ఆగ సురేష్ జన్మదిన వేడుకలు గురువారం ప్రెస్ క్లబ్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ మాజీ అధ్యక్షుడు మహ్మద్ ఖుతూబోద్దీన్ పాషా, అమ్మ చారిటబుల్ ట్రస్ట్ పౌండర్ / చైర్మన్ పుల్ల శ్రీనివాస్ గౌడ్ ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సురేష్ తో కేక్ కట్ చేయించి.ఘనంగా సన్మానించారు.

## వివాహ వేడుకకు హాజరై శుభాకాంక్షలు తెలిపిన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్





అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ నేరడిగొండ మండల కేంద్రానికి చెందిన షేక్ శంశోదిన్ కూతురి వివాహ వేడుక పట్టణ కేంద్రంలోని లక్ష్మీ గార్డెన్స్ లో ఘనంగా జరిగింది ఈ వివాహ వేడుకకు హాజరై శుభాకాంక్షలు తెలిపిన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ ఆయన బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు వసంత్ రావు, సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ కుర్మే మహేందర్, బారే నగేందర్, మౌలానా, యండి సద్దాం, గజ్జెల అశోక్ తదితరులు పాల్గొన్నారు


# గ్రామ దేవతల భూములు ఆక్రమణ

మల్లాపూర్ అమృత్ తెలంగాణ అక్టోబర్ 30 మల్లాపూర్ మండలం మొగిలిపేట గ్రామంలో గ్రామ దేవతల భూములు ఆక్రమణకు గురవుతున్నాయని ప్రజలు వాపోతున్నారు అందరికోసం ,అందరిడబ్బుతో,అందరం చేసుకునే పండుగలు గ్రామ దేవతల (పోశమ్మ) పండుగలు ఇప్పుడు కొందరే వెళ్లి జరుపుకునే పరిస్థితి ఏర్పడింది .ఒకప్పుడు అందరం కలసి వెళ్లి వంటలు చేసుకుని తిని మంచి చెడులు మాట్లాడుకునే గొప్ప సంస్కృతి కలిగిన గ్రామం ఇప్పుడు ఎవరికి వారే యమునా తీరే అన్నట్టు ఎందుకుంటున్నారు .ఎందుకంటే అక్కడెక్కడ వంటలు చేసుకోవడం కాదు కనీసం నిబడడానికి కూడా స్థలం లేకుండా అక్రమించారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు .ముఖ్యంగా ఎల్లమ్మ వద్ద కనీస అవసరాలైన త్రాగడానికి నీరు , నిలబడడానికి నీడ ,వంట చేసుకోవడానికి స్థలం కూడా లేకుండా పోయిందని, కనీసం అక్కడ పూజ ఎక్కడ చేయాలో ఎల్లమ్మ దేవతను వెతుక్కోవలసిన పరిస్థితి ఏర్పడుతుందని గ్రామస్థులు ,భక్తులు వాపోతున్నారు. దీనికి కారణమైన వారి మీద ఎందుకు చర్యలు తీసుకోవడం లేదన్నది ప్రజల వాదన. పేదవారికి ప్రభుత్వం కేటాయించిన అసైన్డ్ భూములను కొంటే చట్టరిత్యానేరమని తెలిసిన నయానో భయానో ఇచ్చి ,లేదా బ్రతిమాలో బెదిరించో కొన్నాకూడ,ప్రజలు పన్నులు కడితే వాటి ద్వారా జీతం తీసుకుంటున్నా ప్రజలను పట్టించుకోని రెవెన్యూ అధికారులు , గ్రామదేవతల దగ్గర భూములు ఆక్రమించిన పట్టించుకోని వీడీసీలు ఒకటేనని గ్రామస్థులు అనుకుంటున్నారు. ప్రభుత్వం పేదవారికి కేటాయించిన అసైన్డ్ భూములను ప్రేరేపణకు గురి చేసి



కొన్నవారిని ఎప్పుడో ఒకప్పుడు చట్టం శిక్షిస్తుందన్నది ఎంత నిజమో , పోషమ్మల దగ్గర భూములు ఆక్రమించిన వారిని గ్రామదేవతలు శిక్షిస్తారని ప్రజలు ఆశిస్తున్నారు

## పెళ్లికి హాజరైన బోరంచు శ్రీకాంత్ రెడ్డి



అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని గాయత్రీ గార్డెన్స్ లో జరిగిన శ్రేష్ఠ – శ్రీకర్ దంపతుల వివాహానికి, అలాగే చిలుకూరి లక్ష్మీ గార్డెన్స్ లో జరిగిన లిపిక – నర్సింగ్ రెడ్డి దంపతుల వివాహాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి వారికి అభినందనలు తెలిపిన తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి గారు.

## తుఫాన్ ప్రభావంతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

అచ్చంపేట :రెండు రోజుల నుంచి కురిచిన భారీ వర్షానికి రైతులు వేసుకున్న పత్తి జొన్న మొక్కజొన్న, వరి, పల్లి, పంటలు పూర్తిగా నష్టపోయాయి. తక్షణమే రెవెన్యూ అధికారులు సర్వే చేసి నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని (భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు) సిపిఎం మండల కార్యదర్శి వర్ధ%శీ% సైదులు గురువారం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆర్డీవో ఆఫీస్ లో ఏవో పరిపాలన అధికారి సలాం ఉద్దీన్ కు డిమాండ్లతో కూడిన వినత్రపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి వర్ధ%శీ% సైదులు మాట్లాడుతూ%రా%. రైతులు ఆరుగాలం కష్టం చేసి కోతలు కోసేవేళ భారీ వర్షం రావడం వల్ల పంటలన్నీ దెబ్బతిని రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారని, అట్లాంటి రైతులను ప్రభుత్వము అగ్రికల్చర్ అధికారులచే సర్వేలు జయించి నష్టపోయిన రైతాంగాన్ని ఎకరాకు 50వేల చొప్పున ఇచ్చి ప్రభుత్వం ఆదుకోవాలని ప్రభుత్వాన్ని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో డిమాండ్ చేశారు.

## నర్సింగ్ కళాశాల ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు పూర్తి చేయాలి



జోగులాంబ అమృత్ తెలంగాణ: గద్వాల గద్వాలలో రూ.33.02 కోట్ల నిధులతో నిర్మించిన నర్సింగ్ కళాశాల, వసతి గృహ భవనాల మిగిలి ఉన్న పనులను త్వరగా పూర్తిచేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ అన్నారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో నర్సింగ్ కళాశాలతో పాటు, మెడికల్ కళాశాల విద్యార్థుల వసతిగృహ ఏర్పాట్ల పనులు, ఇతర అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ..నవంబర్ నెలలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి చేతులమీదుగా నర్సింగ్ కళాశాల, వసతి గృహ భవనాల ప్రారంభోత్సవం తో పాటు రూ .130 కోట్ల నిధుల అంచనా తో మెడికల్ కళాశాల, వసతి గృహ భవనాల నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. మెడికల్ కళాశాల విద్యార్థినిలు ఉండే వసతి గృహంలో ఇంకా అవసరమైన మౌలిక వసతులు ఏమైనా ఉంటే వారంలోగా ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపాలన్నారు. మెడికల్ కళాశాల సమీపంలోనే నిర్మిస్తున్న క్రిటికల్ కేర్ యూనిట్ భవన పనులు కూడా వేగవంతం చేయాలని, త్వరలోనే తాను క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలిస్తానన్నారు. నర్సింగ్ కళాశాల చుట్టూ ప్రహరీ నిర్మాణం, ఇతర పనులు చేసేందుకు ప్రతిపాదనలు పంపిస్తే అవసరమైన నిధుల మంజూరుకు ప్రభుత్వానికి నివేదిస్తానన్నారు.

ఈ సమావేశంలో టీజీఎంఎస్ ఐడిసి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వేణుగోపాల్, డిప్యూటీ ఈఈ శ్రీనివాసులు, ఏఈ రహీం, మెడికల్ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ కవిత, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ హనుమంతమ్మ, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఇందిర, తదితరులు పాల్గొన్నారు.

# రన్ ఫర్ యూనిటీ

**సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతిని పురస్కరించుకొని 5k రన్ పరుగు**
**రేపు ఉదయం 6 గంటలకు స్థానిక ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో ప్రారంభం.**
**ప్రజలు, యువత, విద్యార్థులు ఉద్యోగులు, మహిళలు అందరికీ ఆహ్వానం.**
**పట్టణంలోని ప్రధాన కూడళ్ల గుండా కొనసాగనున్న పరుగు.**
**మండలాల వారీగా ర్యాలీ నిర్వహణ.**
**ఉట్నూర్ అదనపు ఎస్పీ కాజల్ సింగ్ ఐపీఎస్**



అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి రన్ ఫర్ యూనిటీ పేరుతో ఆదిలాబాద్ పట్టణంలోని ఇందిరా ప్రియదర్శిని స్టేడియం నందు రేపు ఉదయం సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతిని పురస్కరించుకొని నిర్వహిస్తున్న 5%ఎ% రన్ కార్యక్రమంలో ప్రజలు విద్యార్థులు యువత ఉద్యోగులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయవలసిందిగా ఉట్నూర్ అదనపు ఎస్పీ కాజల్ సింగ్ ఐపీఎస్ పిలుపునిచ్చారు. జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు రేపు నిర్వహించబడుతున్న 5కే రన్ కార్యక్రమం అదనపు ఎస్పీ కాజల్ సింగ్ ఐపీఎస్ గారీ చే ఉదయం ఇందిరా ప్రదర్శిని స్టేడియం నందు ప్రారంభమై పట్టణంలోని ప్రధాన కూడళ్ల లైనా కలెక్టర్ చౌరస్తా ఎన్టీఆర్ చౌక్ వినాయక చౌక్ నేతాజీ చౌక్ అంబేద్కర్ చౌక్ వరకు కొనసాగి తిరిగి అదే మార్గంలో ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో ముగుస్తుందని తెలిపారు.

జాతీయ సమగ్రత ఐక్యతను కాపాడే విధంగా నిర్వహించే ఈ పరుగు కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయవలసిందిగా పిలుపునిచ్చారు. పట్టణంలోని వన్ టౌన్, టూ టౌన్, మావల, సాయుధ పోలీసు దళం, జిల్లా పోలీసు కార్యాలయం సిబ్బంది ప్రత్యేకంగా పాల్గొంటూ పరుగున విజయవంతం చేస్తున్నారని తెలిపారు. అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న వివిధ పోలీస్ స్టేషన్లో పరిధిలో ప్రజలు యువత యూనిటీ ర్యాలీలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరారు.

# నిర్మల్ పోలీస్ మీ పోలీస్

## నిర్మల్ పోలీసింగ్ లో మహిళా మైలురాయి – బ్లూ కోర్ట్స్, డయల్ 100 కి సత్వర ప్రతి స్పందన

## సైబర్ నేరాలు, ట్రాఫిక్ నియమాల గురించి పాఠశాలల్లో అవగాహన

## ఈ వారం కూడా మరింత ప్రభావవంతంగా కొనసాగిన నారిశక్తి కార్యక్రమం





అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి నిర్మల్ జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్ నాయకత్వంలో ప్రతీ వారం లాగే నిన్న (29.10.2025) రోజున కూడా "నారిశక్తి" కార్యక్రమం మరింత ప్రభావవంతంగా కొనసాగింది. నిర్మల్ పోలీస్ శాఖ చేపడుతున్న ప్రతి బుధవారం "నారిశక్తి" కార్యక్రమంలో భాగంగా, ఈ వారం కూడా మహిళా పోలీస్ సిబ్బంది తమ పోలీస్ స్టేషన్ల పరిధుల్లో పెట్రోలింగ్ డ్యూటీ తో పాటు వచ్చిన డయల్ 100 కాల్స్‌కు తక్షణమే స్పందించి బాధితుల సమస్యలను పరిష్కరించారు. వీటితో పాటు విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టి, గ్రామాల్లో ఉన్న పాఠశాలలను సందర్శించి పిల్లలకు సైబర్ నేరాల గురించి అవగాహన కల్పించారు.మరియు ప్రజలకు ట్రాఫిక్ నియమాలు, మైనర్ డ్రైవింగ్ వల్ల కలిగే దుష్పరిణామాలు, మద్యం తాగి వాహనాలు నడపడం, హెల్మెట్ లేకుండా ప్రయాణం చేయడం వల్ల సంభవించే ప్రమాదాల గురించి వివరించారు. విలేజ్ పోలీసింగ్ లో భాగంగా మహిళా సిబ్బంది తమ పోలీస్ స్టేషన్ పరిధి లోని ప్రతీ గ్రామాల్లో తిరుగుతూ కల్తీ కల్లు, గంజాయి వాడకం, అక్రమ రవాణా పై ప్రజలకు చైతన్యం కల్పించారు. అనంతరం నారిశక్తులు వాహన తనిఖీలు చేసి, డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లు నిర్వహించి, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నారు. ఈ "నారి శక్తి" కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని పోలీస్ స్టేషన్ల మహిళా సిబ్బంది చాలా ఉత్సాహంగా పాల్గొన్నారు.

# నష్ట పోయిన రైతంగాన్ని ఆదుకోవాలి

నెల్లికుదురు :అమృత్ తెలంగాణ: మొంతా తుఫాన్ ప్రభావంతో కురిసిన అకాల వర్షాలకు పంటలు నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని బి ఆర్ ఎస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ యాసం రమేష్ అన్నారు. వర్షాలకు నష్టం జరిగిన పంటలను పరిశీలించే కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇట్టి వర్షాలకు మండల పరిధిలోని పత్తి వరి మొక్కజొన్న మిరప పంటలు వేసిన రైతులు తీవ్రంగా నష్ట పోయి పెట్టుబడులు కూడా చేతికి వచ్చే పరిస్థితి లేదన్నారు కావున ప్రభుత్వం వెంటనే స్పందించి అధికారులతో క్షేత్ర స్థాయి పరిశీలన జరిపించి జరిగిన నష్టానికి తగిన పరిహారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు శివర్ల కొమురయ్య, ఆవుల సాయిమల్లు, భత్తిని నవీన్ రైతులు ఆకుల మల్లేష్, యాసం వెంకన్న,దాసరి కుమార్ తదితరులు పాల్గొన్నారు .



# చేతికొచ్చే పంట.. వర్షార్పణం



శాయంపేట :అమృత్ తెలంగాణ: అకాల వర్షానికి వరి పత్తి పొలాలన్నీ నేలకు ఒరిగి నీటిలో మునిగి రైతులకి తీవ్ర నష్టాన్ని కలిగించాయి. రైతులు ఏమి చేయాలో దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. వరి కోయడానికి సిద్ధంగా ఉన్న పరిస్థితిలో ఒక్కసారిగా భీకరమైన వర్షం ఏడతెరిపి లేకుండా కురవడం మూలంగా పంటలన్నీ నీటిలో మునిగి వేలాడుతున్నాయి. నీట మునిగిన పంటలను చూసిన రైతులు కన్నీరు మున్నీరవుతున్నారు. దేవుడా ఎందుకు మాకు ఈ శిక్ష అంటూ దిగాలుగా కూర్చుని రోదిస్తున్నారు. ఆరుగాలం కష్టించి పెట్టుబడి పెట్టిన పంట చేతికొస్తుందనే టైములో తీవ్రమైన మొంతా తుఫాను వల్ల నష్టపోయామని బాధను వ్యక్తం చేస్తున్నారు.

నీటిలో మునగడం వల్ల పంటలు అక్కరకు వచ్చే పరిస్థితి లేదు మండలంలోని 24 గ్రామపంచాయతీలలో బుధవారం కురిసిన తుఫాను తో వాగులు వంకలు కుంటలు చెరువులు నిండి వలుగు పారుతున్నాయి. ఎటు చూసినా జల ప్రవాహమే ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియని స్థితిలో ప్రజలు బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నారు. ఎన్నడు లేని విధంగా వర్షాలు కురవడం రైతాంగానికి తీరని లోటును కలిగించింది. కౌలు రైతులు అప్పులు



తెచ్చి పంట వేస్తే ఆ అప్పులకు వర్షం తోడై మరింత భారం పడేలా చేసింది ఎకరాల కొద్ది పంటలు నీటిలో మునిగిపోయాయి. వాగులు పొర్లిపోవడం వలన చుట్టుపక్కల పంట పొలాలు నీటి తాకిడికి కొట్టుకుపోయాయి. పెట్టుబడి మొత్తం నీటిలో కొట్టుకుపోయిందని పొలాలను చూసిన రైతులు మనసులో మదన పడుతున్నారు. ప్రభుత్వం అధికారుల ద్వారా సర్వే చేయించి రైతులను ఆదుకోవాలని కోరుతున్నారు.

ప్రభుత్వం ఆదుకోవాలి

నాకు తొమ్మిది ఎకరాల 31 గుంటల భూమి ఉంది ఇందులో నేను వరి పంట వేశాను అకాల వర్షానికి పంట మొత్తం నీటి మునిగింది వరద తాకిడి ఎక్కువగా రావడం వల్ల చేతికొచ్చే పంట పూర్తిగా అడ్డం పడి నీళ్ల పాలయింది 10 రోజుల్లో పంట కోసేది నోటికాడి పంట నీళ్ల పాలైంది లక్షల్లో నష్టం వాటిల్లింది ప్రభుత్వం స్పందించి నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలి.

పెద్దిరెడ్డి రాజిరెడ్డి వరి రైతు పత్తిపాక.. ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలి

నేను సన్న కారు రైతును నాలుగు ఎకరాలు పత్తి వేశాను. పంట వేసినప్పటి నుండి అకాల వర్షాలు పడుతూనే ఉన్నాయి. ఈ వర్షాభావం వల్ల పత్తి చెట్లు పూర్తిగా కాండం నీటిలో నాని మొక్క చనిపోవడం జరిగింది కొన్ని చెట్లకు కాయలు కాసినప్పటికీ పత్తి ఏరే టైంలో వర్షాలు రావడం వల్ల ఆ పత్తి వాన నీటికి నాని నల్లగా మారుతున్నది. ఇప్పటివరకు పత్తి ఏరింది లేదు కూలీల ను పంట చేనులోకి తీసుకెళ్లేసరికి బుధవారం కురిసిన వర్షానికి అది పూర్తిగా తడిచింది. ఆ పత్తిని మిల్లుల వారు కొనే పరిస్థితి లేదు. ఏరిన కూల్లు కూడా వచ్చే పరిస్థితి లేదు పూర్తిగా నష్టపోయాం. ప్రభుత్వం స్పందించి నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని విజ్ఞప్తి.

# అమృత్ తెలంగాణ సినిమా వార్తలు


# తల్లైనా తగ్గేదేలేదు.. ..



కన్నడ బ్యూటీ ప్రణీత అందం..అభినయం చూసి టాలీవుడ్ లో పెద్ద హీరోయిన్ అవుతుందని భావించారంతా. ఆ తరహాలో కొన్ని సినిమాలు చేసింది. స్టార్ హీరోలతో తెరను పంచుకోవడంతో ఆరోజు కాకపోతే తర్వాతైనా పెద్ద స్టార్ కాకుండాపోతుందా? అని ఓ సెక్షన్ ఆడియన్స్ విశ్వసించారు. కానీ అది జరగలేదు. 'బావ' సినిమాతో లాంచ్ అయిన బ్యూటీ అటుపై ఆరేడు సినిమాలు చేసి టాలీవుడ్ నుంచి నిష్క్రమించాల్సి వచ్చింది. ఎక్కడ నుంచైతే వచ్చిందో మళ్లీ అక్కడికే తిరోగమనం చెందాల్సి వచ్చింది. మధ్యలో బాలీవుడ్..కోలీవుడ్ లో కొన్ని సినిమాలు చేసింది. కానీ మాతృభాషలో దక్కిన గుర్తింపు ఇంకె భాషలో దక్కలేదు. ఈ క్రమంలో వ్యాపార వేత్త నితిన్ రాజు తో ప్రేమలో పడింది. కొన్నాళ్ల పాటు ప్రేమ అటుపై పెళ్లి సంగతి తెలిసిందే. ఇటీవలే ఓ బిడ్డకి జన్మనిచ్చింది. ఈ నేపథ్యంలో ప్రణీత సినిమా కెరీర్ ముగిసినట్లే అని అంతా భావించారు. పెళ్లైంది. ..పిల్లకి తల్లైంది ఇక కుటుంబ జీవితానికే అంకితమవుతుందని భావించారు. కానీ అమ్మడు మ్యాకప్ వేసుకోవడం లో వెనుకడుగు వేయలేదు. పెళ్లి చేసుకున్నా సినిమాల్లో కొనసాగింది. భర్తని ఒప్పించి తనకిష్టమైన రంగం వైపు రాణించాలనే కోర్కెను నెరవేర్చుకుంటుంది. మరోవైపు సోషల్ మీడియా వేదికగా సెగలు తగ్గలేదు. ఎప్పటికప్పుడు ఇన్ స్టా వేదికగా హాట్ ఫోటోలతో వెడెక్కిస్తూనే ఉంది. తల్లి అయింది కాబట్టి ఈసారైనా ఆ వేగం తగ్గుతుందని అంతా భావించారు. కానీ తగ్గేదేలే అంటూ దూసు కుపోతుందని తాజా ఫోటో చూస్తే అర్థమవుతుంది. బీచ్ లో బికినీలో దిగిన ఓ ఫోటో ఒకటిప్పుడు నెట్టింట వైరల్ గా మారింది. బ్లాక్ కలర్ హాట్ బికినీ లో అలా వాక్ చేసుకుంటో వస్తోన్న వీడియో నెట్టింట వైరల్ అవుతోంది.

# తమన్నా ఇదే కరెక్ట్ రూట్ అనుకుంటే మాత్రం..!


సౌత్ లో అలాంటి క్రేజ్ సంపాదించుకున్న అతి తక్కువ భామల్లో మిల్కీ బ్యూటీ తమన్నా కూడా ఉంటుంది. రెండు దశాబ్దాల నుంచి కథానాయికగా రాణించడం అన్నది చాలా పెద్ద టాస్క్. సౌత్ లో అలాంటి క్రేజ్ సంపాదించుకున్న అతి తక్కువ భామల్లో మిల్కీ బ్యూటీ తమన్నా కూడా ఉంటుంది. శ్రీ సినిమాతో మొదలైన ఆమె కెరీర్ ఇప్పటికీ తన పాత్రలతో అలరిస్తుంది. సినిమా పట్ల తమన్నాకి ఉన్న ప్యాషన్, అంకిత భావమే ఆమెను ఇక్కడిదాకా తీసుకొచ్చిందని చెప్పొచ్చు. ఒకప్పుడు స్టార్స్ అందరితో కలిసి నటించిన తమన్నా ఇప్పుడు సెలెక్టెడ్ సినిమాలు చేస్తుంది. బాలీవుడ్ లో వెబ్ సీరీస్ లతో కూడా అలరిస్తున్న అమ్మడు సౌత్ లో మాత్రం తన మార్క్ చాటే సినిమాలను ఎంపిక చేసుకుంటుంది. లేటెస్ట్ గా తమన్నా ఓదెల 2 సినిమాలో నటించింది. అశోక్ తేజ డైరెక్ట్ చేసిన ఈ సినిమాకు సంపత్ నంది అన్నీ తానై నడిపించాడు. ఓదెల కమర్షియల్ ఫ్యాక్టర్స్ ని పక్కన పెడితే తమన్నా చేసిన ఈ అటెంప్ట్ కి ఆడియన్స్ ఇంప్రెస్ అవుతున్నారు. అంతేకాదు తమన్నా ఈ రూట్ లోనే వెళ్తే బెటర్ అని భావిస్తున్నారు. ఓదెల 2 కథ ఇదివరకు చాలా సినిమాల కథలను పోలి ఉ ందన్న టాక్ ఉన్నా తమన్నా ఇలానే ఫిమేల్ సెంట్రిక్ కథలతో ఆడియన్స్ ని మెస్మరైజ్ చేసే పాత్రలు చేస్తే బాగుంటుందని అనుకుంటున్నారు. తమన్నాలో ఉన్న అసలు నటి ఇలాంటి సినిమాలు చేసినప్పుడు మాత్రమే బయటకు వస్తుంది. ఐతే ఓదెల 2 సినిమా చేస్తున్న టైం లో తమన్నా కూడా ఇక మీదట లేడీ ఓరియెంటెడ్ సినిమాలే అది కూడా కాస్త డిఫరెంట్ గా ఉండేలా ప్లాన్ చేయాలని అనుకున్నదట. ఓదెల 2 అటెంప్ట్ కి తమన్నా వరకు మంచి మార్కులే పడ్డాయి. ఐతే నెక్స్ట్ సినిమాల్లో కథా బలం కూడా బాగుండే సినిమాలు చేస్తే తను పెట్టే ఎఫర్ట్ కి మించిన రిజల్ట్ వచ్చే ఛాన్స్ ఉంటుంది.



ఐతే ఇన్నేళ్ల కెరీర్ లో ఇప్పటికీ తమన్నాని లీడ్ రోల్ లో పెట్టి సినిమాలు చేస్తున్నారు


# స్టార్ హీరో డాటర్.. స్టన్ అయ్యేలా

బాలీవుడ్ సినిమా ప్రపంచంలో ఇటీవల కాలంలో స్టార్ హీరోలకు సంబంధించిన ఫ్యామిలీ మెంబర్స్ సినిమాల్లోకి కాస్త ఎక్కువగానే ఎంట్రీ ఇస్తున్నారు. ముఖ్యంగా స్టార్ డాటర్స్ అయితే నేటితరం గ్లామర్ హీరోయిన్స్ కి ఏ మాత్రం తక్కువ కాకుండా అడుగుపెడుతూ ఉండడం విశేషం. ఇక గత కొంత కాలంగా సైఫ్ అలీ ఖాన్ కూతురు కూడా గ్లామరస్ హీరోయిన్ గా తనకంటూ ఓ ప్రత్యేకమైన గుర్తింపును అందుకునే విధంగా ప్రయత్నాలు చేస్తోంది. ఈ బ్యూటీ సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తున్న ఫోటోలకు కూడా మంచి రెస్పాన్స్ వస్తోంది. ఎలాంటి ఫోటోలు పోస్ట్ చేసిన కూడా నిమిషాల్లో వైరల్ అవ్వాల్సిందే. సారా అలీ ఖాన్ ప్రస్తుతం టాలీవుడ్ ఇండస్ట్రీ లో చాలా బిజీగా ఉన్న హీరోయిన్స్ లలో ఒకరు. మొదట బద్రీనాథ్ సినిమాతో వెండితెరకు పరిచయమైన ఈ బ్యూటీ ఆ తర్వాత సక్సెస్ ఫెయిల్యూర్స్ తో సంబంధం లేకుండా నేటి తరం యువ హీరోలతో అవకాశాలు అందుకుంటోంది. ఇక అప్పుడప్పుడు బికినీ అందాలతో కూడా షాక్ ఇస్తోంది. సోషల్ మీడియాలో కూడా ఈ బ్యూటీకి ఈ మధ్యకాలంలో ఫ్యాన్ ఫ్లవర్స్ ఒక్కసారిగా పెరిగి పోయారు. ఆమె పోస్ట్ చేస్తున్న ఫోటోలు చూస్తే ఎవరికైనా సరే దిమ్మతిరగాల్సిందే. రీసెంట్ గా మోకాళ్ళ మీద కూర్చుని ఉన్న ఒక ఫొటోలో చాలా స్టైలిష్ గా కనిపించింది. సారా గతంలో ఎప్పుడూ లేని విధంగా దర్శనమివ్వడంతో పాటు పాటు ఒక అర్థవంతమైన క్యాప్షన్ కూడా ఇచ్చింది. నేను నా



మోకాళ్ళమీద లేను.. కానీ ప్రస్తుతం డైమండ్స్ దొరుకుతున్నాయి అంటూ వివరణ ఇచ్చింది.

# జిల్లనిపించిన గురు బ్యూటీ



విక్టరీ వెంకటేష్ నటించిన గురు చిత్రంతో తెలుగు వారికి పరిచయమైంది రితికా సింగ్. పాత్ర స్వభావానికి తగ్గట్టు రితిక మాస్ అప్పీల్ రఫ్ నేచుర్ ఆ మూవీకి పెద్ద ప్లస్ అయ్యాయి. నటిగా మంచి మార్కులే వేసారు క్రిటిక్స్. కానీ ఎందుకనో రితిక తెలుగు సినీపరిశ్రమలో క్లిక్ కాలేదు. ప్రస్తుతానికి తమిళంలోనే అడపాదడపా నటిస్తోంది. ఏడాది కాలంగా ఆశించినంత పెద్ద అవకాశాల్ని అయితే అందుకోలేదు. అయితే ఇతర నాయికలకు ధీటుగా సోషల్ మీడియాలో కొన్ని టీజింగ్ వీడియోలు ఫోటోలను షేర్ చేస్తూ అభిమానుల్ని ఆటపట్టిస్తోంది.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com